# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



జన్నారం, జూన్ 19(వుదయం విలేకరి) ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.గురువారం రోజున రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కార్యకర్తలతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ, మేకల మాణిక్యం, ఫ్యాక్స్ చైర్మన్ అల్లం రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ఫస్సిఉల్లా, ఏఎంసి డైరెక్టర్ లు బినవేని రాజన్న యాదవ్, బెడద సత్తయ్య,సీనియర్ నాయకులు ఇసాక్, మచ్చ శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు కస్తూరి భూమన్న, దాముఖ కరుణాకర్, మాజీ జెడ్పిటిసి పంకజ, జన్నారం మాజీ సర్పంచ్ నందు నాయక్, మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పాదం రాకేష్,నాయకులు బి.స్వామి, ఈర్నాల గంగన్న, ఎం.ఇందయ్య, సుధీర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాజిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



అలంపూర్ జూన్ 19 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజక వర్గంలోని వడ్డేపల్లి మండలంలోని తిమ్మాజిపల్లి లోని ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామస్తులు, యువకుల ఆధ్వర్యంలో 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భం పురస్కరించుకొని ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నరసింహులు హాజరై 10 సంవత్సరాల నుండి ఎవరు కూడా ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం కలిగించే విధంగా గ్రామస్తులంతా ఏకమై గట్టి నిర్ణయంతో ఉన్నందుకు గ్రామస్తులను యువకులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. తిమ్మాజి పల్లి పాఠశాల రాష్ట్రానికే ఆదర్శమని ఆయన కొనియాడారు. అంతేకాకుండా జోగులాంబ జిల్లాలో మిగతా గ్రామాలు కూడా తిమ్మాజి పల్లె పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం అనంతరం ఉచిత పుస్తకాలు, దుస్తుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయులు దేవేందర్, వెంకట్ రాములు, దస్తగిరి, గ్రామ యువకులు నాగేష్ యాదవ్, గౌనింటి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.


# గుడుంబా రవాణా చేస్తున్న ఆటో పట్టివేత ఇద్దరు అరెస్ట్.

ఎక్సైజ్ సీఐ తాతాజీ.




పరకాల జూన్ 19 (వుదయం ప్రతినిధి: పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్ వద్ద రూట్ వాచ్ నిర్వహించి నందిగామ రేలకుంట నుండి ఆత్మకూరు మండలం లోనికి ఆటో లో గుడుంబా రవాణా చేస్తున్న భూక్యా సుజాత, భూక్యా జగన్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసి ఆటో, 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఈ రూట్ వాచ్ లో పాల్గొన్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తో ఎక్సైజ్ ఎక్సైజ్ సులోచన కానిస్టేబుల్ శ్రీనివాస్ విజయ్ దిలీప్ పాల్గొన్నట్లు తెలిపారు.

# బారెపల్లి పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



బెల్లంపల్లి, జూన్19 (వుదయం ప్రతినిధి) చెట్లు మానవుని మనుగడకు ఎంతో ముఖ్యమని తాండూరు ఎం ఈ ఓ మల్లేషం అన్నారు.గురువారం మండలంలోని బారెపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం ఉమారాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాసాది శ్రీరాములు, ఉపాధ్యాయులు సతీష్ కుమార్. మురలీధర్ గౌడ్ పాల్గొన్నారు

# ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల!



హనుమకొండ, జూన్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బిఏ, బీకాం, బీఎస్సీ, 2,4,6(రెండవ, నాలుగవ, ఆరవ) సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య రామచంద్రం, కేయు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో కేయూ ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి గల కళాశాలలో పరీక్షల ఫలితాలు వెనువెంటనే విడుదల చేయడం జరుగుతుందని, ఉత్తీర్ణత శాతం కూడా బాగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఇందులో రెండవ సెమిస్టర్ లో 1255 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 1236 మంది పరీక్ష రాయగా 620 మంది విద్యార్థులు (50.16) శాతం ఉత్తీర్ణత సాధించారు. 4(నాలుగవ), సెమిస్టర్ లో 952 మంది రిజిస్టర్ చేసుకోగా 927 మంది పరీక్ష రాయగా 540 మంది విద్యార్థులు (58.25%) ఉత్తీర్ణిత సాధించారు, అదేవిధంగా6(ఆరవ సెమిస్టర్ లో) 765 మంది రిజిస్టర్ చేసుకోగా 742 మంది పరీక్ష రాయగా 582 మంది విద్యార్థులు 78. 44) శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో 59.97% ఉత్తీర్ణత సాధించినట్లు ఉపకులపతి పేర్కొన్నారు. 2.బి ఏ విభాగం రెండవ సెమిస్టర్ లో 345 మంది మహిళలు పరీక్షకు హాజరు కాగా, 160 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా 112 పురుషులు పరీక్షకు హాజరుకాగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీకాం విభాగంలో: 154 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా బీకాం ఫైనాన్స్ విభాగంలో మహిళా విద్యార్థులు 22 మంది పరీక్ష రాయగా ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు, పురుష విద్యార్థులు ఆరుగురు పరీక్ష రాయగా, ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో మహిళలు 317 మంది పరీక్ష రాయగా 124 మంది ఉత్తీర్ణత సాధించారు, 200 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 137 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా బిఎ ఆనర్స్ విభాగంలో మహిళలు 18 మంది పరీక్ష రాయగా 8 మంది ఉత్తీర్ణత ఇద్దరు పురుష విద్యార్థులు పరీక్ష రాయగ ఇద్దరు మాత్రమే ఉత్తిరిత సాధించారు. 3. నాలుగవ సెమిస్టర్ లో బిఏ విభాగంలో మహిళలు 230 మంది పరీక్ష రాయగా 121 మంది ఉత్తీర్ణత సాధించారు, పురుషులు 72 మంది పరీక్ష రాయగా 51 మంది విద్యార్థులు ఉత్తిరిత సాధించారు. బీకాం విభాగంలో 153 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, 90 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 66 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో 223 మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా 113 మంది ఉత్తీర్ణత సాధించారు, పురుషులు 133 మంది పరీక్ష రాయగా 107 మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ (సోషయాలజీ) విభాగంలో 14 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ఐదు మంది పాస్ అయినారు, ఆరుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ విభాగంలో ఐదు మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు, పురుష విద్యార్థులు ఒక్కరు పరీక్ష రాయగా ఒకరు ఉత్తిరిత సాధించారు. 4. ఆరవ సెమిస్టర్ బిఏ విభాగంలో 197 మంది మహిళా విద్యార్థుల పరీక్ష రాయగా, 160 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 60 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. కామర్స్ విభాగంలో 96 మంది మహిళా విద్యార్థులు పరీక్ష రాయగా 59 మంది ఉత్తీర్ణత సాధించారు, 71 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 64 మంది ఉత్తీర్ణత సాధించారు. 5. బీఎస్సీ విభాగంలో 177 మంది మహిళలు పరీక్ష రాయగా 119 మంది ఉత్తీర్ణత సాధించారు, 121 మంది పురుష విద్యార్థులు పరీక్ష రాయగా 108 మంది ఉత్తీర్ణత సాధించారు. బిఏ ఆనర్స్ సోషియాలజీ విభాగంలో 11 మంది మహిళ విద్యార్థులు పరీక్ష రాయగా ఏడుగురు ఉత్తీర్ణత సాధించారు. నలుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా నలుగురు వ్యక్తిగత సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ విభాగంలో ఐదుగురు పురుష విద్యార్థులు పరీక్ష రాయగా ఐదుగురు పాసయ్యారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీలత పరీక్షల నియంత్రణ అధికారి సుధీర్, డాక్టర్. గిరిప్రసాద్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ..




పరకాల జూన్ 19 (మెట్రో డిజిటల్ న్యూస్): భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్థానిక పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు రాష్ట్ర నాయకులు పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి,డాక్టర్ సంతోష్ కుమార్గుజ్జా సత్యనారాయణ రావు పాల్గొని చెట్లు నాటడం జరిగింది. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులుమాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ..గత 11 సంవత్సరాలలో సేవ సుపరిపాలన మరియు పేదల సంక్షేమమే ధ్యేయంగా పధాని నరేంద మోదీ న్యాయకత్వంతో భారత్ ప్రతి సవాలను ఎదుర్కొంటూ మన దేశ సైనికులు ధైర్య సాహసాలతో సరిహద్దు లో ప్రాణాలను పణంగా పెట్టి మనల్ని రక్షిస్తూన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఎగుమతులు 34 రెటు పెరిగి 23,622 కోటకు చేరాయి. 'పచండ' హెలికాప్టర్ ఆకాశ్ వంటి స్వదేశీ అభివృది చేసిన ఆయుధాలను సెనికులు విజయవంతంగా వినియోగించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ లో భారత సెనిక దళాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్ మరియు పాకిసాన్ పాంతంలో 9 ఉగవాద శిబిరాలు, 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగింది. ముంబయి పుణె , ఢిలీ హెకోరు, హెదరాబాద్ దిల్సుఖ్ నగర్ వంటి నగరాల్లో బాంబు పేలుడు ఘటనలు జరిగాయి. అప్పుడున్న ప్రభుత్వాలు ఉగ్రవాద చర్యలు అన్నివేయలేకపోయాయి మోడీ వచ్చాక వాళ్ళ ఆటలు సాగనీయకుండా చర్యకు ప్రతి చర్య ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా భారత సైన్యాన్ని సంసిద్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ పి జయంత్ లాల్,చందుపట్ల రాజేందర్ రెడ్డి, కూతురు రాజు రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజకుమార్, నడికూడా మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ మార్త రాజభద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్ర రామన్న, మేకల రాజా వీరు, దార్నారాయణదాసు, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త బిక్షపతి, బండి రవి,కొమ్మిడి మహేందర్రెడ్డి, మాజీ సర్పంచ్ శివకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, ఆకుల రాంబాబు, మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద, బాసని హేమలత పటేల్, పాలకుర్తి ప్రతాప్, ముత్యాల దేవేందర్, జి నర్సయ్య, దయ్యాల దేవరాజ్, బాలాజీ మురళీకృష్ణ, పుట్ట రవీందర్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, పల్లె బోయిన భద్రయ్య, దాసరి వెంకటేశ్వర్లు, భూర వెంకటేశ్వర్లు, సంఘ నరేష్, కాలువల గోపీనాథ్, కోడల లింగమూర్తి,సంగీత,గాజర్ల సదానందం జనగాని రాజు, మంతెన సంతోష్, భాస్కర్ బాబు యాదవ్, బిక్షపతి మరియు బూత్ అధ్యక్షులు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెంచడమే బడి బాట లక్ష్యం

**మండల విద్యాధికారి సీతాలక్ష్మీ**




ధర్మపురి జూన్ 19(వుదయం విలేకరి):ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెంచడమే బడి బాట లక్ష్యమని మండల విద్యాధికారి సీతాలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కమలాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రో జయ శంకర్ బడి బాట ముగింపు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో ఎం ఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బడి బాట కార్యక్రమం పాఠశాల లో ప్రవేశాల సంఖ్య పెంచడమే లక్ష్యం నిర్వహించిన కార్యక్రమం ను విజయవంతం చేసిన ఉపాధ్యా యులకు గ్రామాల ప్రజలకు ప్రతి ఒక్కరికి ధర్మపురి మండల విద్యా శాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ ఉపాధ్యాయ బృందం మ్యాన పవన్ కుమార్, ప్రీతి,ఆసిఫ్, రాజేష్,సూర్య తేజ, సంపూర్ణ,సట్టంశెట్టి. అనిల్ తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో జాతీయ పుస్తక పఠన దినోత్సవం

మిర్యాలగూడ, జూన్ 19(ఎ.ఎం.ఎస్): జాతీయ పఠన దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణంలోని నేతాజీ హై స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పతి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలతో స్నేహం పెంచుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## అభివృద్ధి చేస్తానని చెప్పి కెసిఆర్ మాట తప్పారు

భువనగిరి, జూన్ 19(ఎ.ఎం.ఎస్): యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రి బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న గ్రామాన్ని ఏవిధంగా అభివృద్ధి జరిగిందో ఈరోజు ఈ గ్రామాన్ని చూస్తే తెలుస్తోంది అని అన్నారు. ఈ గ్రామంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మీ ముందుకు వచ్చాము అని తెలిపారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత టికెట్ మహిళలను మధ్యలో దింపిన కాండక్టర్.

**–కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని మహిళలు విజ్ఞప్తి.**






పర్వతగిరి జూన్ 19 ( వృదయం ప్రతినిధి) పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన దుడేలా మల్లికార్జున స్వామి గుడి చైర్మన్ బెల్లం రాధిక, బోయిని రేవతి, బెల్లం ఉమా ముగ్గురు మహిళలు ఉప్పరపెల్లి క్రాస్ రోడ్డు స్టేజి లో వరంగల్ వయా అనంతరం చౌటపల్లి రూట్ ఆర్టీసీ బస్సు దాదాపు మూడు కిలోల ఎండమిర్చి బస్తా, చిన్నచిన్న లగేజీ సామాన్లతో ఎక్కి ఆధార్ కార్డు చూపించి మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత టికెట్ గోపనపల్లి వరకు తీసుకొని ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో మిరపకాయ బస్తాను గమనించిన బస్ కండక్టర్ వడ్లకొండ అనంతరం క్రాస్ రోడ్డు వద్ద బలవంతంగా బస్సులో నుంచి సదరు మహిళలను దింపేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్ టికెట్ పథకం లో భాగంగా మేము ఆధార్ కార్డు చూపించి టికెట్ తీసుకొని గమ్యానికి చేరక ముందే మార్గమధ్యంలో బస్సులో నుంచి బయటకు గెంటేసి వెళ్లిపోయిన సదరు కండక్టర్ పై చర్యలు తీసుకోని ఇంకోసారి మహిళలకు ఇలాంటి అవమానం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందని గుర్తు చేశారు. ఇంకోసారి ఇలాంటి అత్యుత్సాహ ప్రయత్నాలు కండక్టర్లు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు

# క్రీడా పాఠశాల ఎంపికకు పోటీలు




జన్నారం, జూన్ 19(వుదయం విలేకరి) క్రీడా పాఠశాల ఎంపిక పోటీలను గురువారం రోజున ఎంఈఓ విజయ్ కుమార్ ప్రారంభించారు.జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఆదేశాల మేరకు జన్నారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) క్రీడా మైదానం లో ఈ ఎంపిక పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 30 మంది విద్యార్థులు పాల్గొనగా 16 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీడీ లు సాగర్,యాకుబ్,తిరుపతి,కాంతయ్య,స్రవంతి, పిఈటీ.శరిష్మా లు ఉన్నారు.

## తన తల్లి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

కల్వకుర్తి, జూన్ 19(ఎ.ఎం.ఎస్): కల్వకుర్తి మండలం ఎల్లికల్ కి చెందిన పాలాది శివకృష్ణ తన తల్లి పాలాది లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం తన కూతురు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాలాది చిన్న బాలయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు బాలస్వామి గౌడ్, గ్రామస్తులు భాస్కర్ రెడ్డి, బాలస్వామి, ప్రధానోపాధ్యాయులు, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఆవరణలోనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్..!

**–చిన్నవంగర లో పొంచి ఉన్న ప్రమాదం**
**–పట్టించుకోని విద్యుత్ అధికారులు**



పెద్దవంగర, జూన్ 19 (వుదయం ప్రతినిధి): ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆ ఇంట్లోని వ్యక్తులు బిక్కుబిక్కుమంటూ భయాందోళన చెందుతున్నారు. ఎలాంటి రక్షణ వలయం లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇంటి ఆవరణలో ఉండడంతో ఆ కుటుంబానికి పెద్ద ప్రమాదం పొంచి ఉంది. మండలంలోని చిన్నవంగర గ్రామంలో రాపోలు వెంకటేశ్వర్లు ఇంటి ఆవరణలో గత పదిహేను సంవత్సరాల క్రితం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఇంటి ఆవరణలోనే ప్రమాదకర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బయటికి రావాలంటే జంకుతున్నారు. పలుమార్లు విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పురవ్వలు ఇంటి రేకులపై ఎగసి పడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అని, ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు. కనీసం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం కూడా ఏర్పాటు చేయకుండా, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రాణాలు పోతేనే అధికారులు స్పందిస్తారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో రాత్రివేళ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నది.విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్ఫార్మర్ భూమి నుంచి తక్కువ ఎత్తులో ఉండడంతో జనవాసులకు, పశువులకు సైతం ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్తులు, ప్రయాణికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మరోచోట ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నిప్పు రవ్వలు ఇంటిమీద పడుతున్నాయి మా ఇంటి ఆవరణలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. పిల్లలు ఆడుకుంటూ వెళ్లి ఏ వైరు పట్టుకుంటారోనని భయమేస్తుంది. ప్రతిరోజు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నాం. పలుమార్లు విద్యుత్ వైర్లు షాక్ సర్క్యూట్ కావడంతో ఇంటిపై నిప్పు రవ్వలు పడుతున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మరోచోట ఏర్పాటు చేయాలి

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం.

**-రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**







కోదాడ,జూన్ 19(వుదయం ప్రతినిధి):రాష్ట్రములో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మోతె మండలం విభళాపురం గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్య లు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవెర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంకి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని అన్నారు. విభళాపురం గ్రామం లో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని మిగిలిన వారు కుడా త్వరగా పనులు మొదలు పెట్టాలని, ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్ లతో కలిపి 400-600 చదరపు అడుగుల్లో నిర్మించాలని సూచించారు. బేస్ మెంట్ పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. ఇది ఆరంభం మాత్రమే అని ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని ఎవరికీ ఇల్లు రాలేదని అభద్రతకి గురి కాకుండా ఉండాలని సూచించారు. జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి ,రెండు విడతలలో రెండు లక్షలు వచ్చినాయా అని అడగగా ఒక లక్ష వచ్చాయి మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయాని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమమ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్లాబ్ పూర్తి అయిన పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు. గత పాలకులు పదేండ్లు ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వకుండా కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకొని పదేండ్ల కాలంలో 8.19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మీరు ఎన్నుకున్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతి నెల అసలు కొంచెం వడ్డీ కలిపి 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు. గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతొ సామాన్య రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు వారిని, ధరణి ని బంగాళఖాతంలో కలిపారని అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలిగించుకొని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా, భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు,అధికారులు, ప్రజల సూచనలతో రూపొందించటం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 20 వరకు వస్తున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్య కి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్య లు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చినవారు ఉన్నారని, అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రైతులు ఇబంది పడకుండా పారదర్శకంగా చట్టం అమలుచేయాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజల కొరకు సంక్షేమ పనులు ఒక్కోకిటి అమలు చేసుకుంటూ వెళ్తున్నామని ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతుందని ఇప్పటికే 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్య సేవలు, సన్న బియ్యం పంపిణి, సన్న వడ్లకి 500 బోనస్, 40 శాతం డైట్ ఛార్జిల పెంపు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జిల పెంపు, 200 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా కింద సాగుకి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12,000 చొప్పున 4 లేదా 5 రోజులలో అందరికి అకౌంట్ లో పడతాయని తెలిపారు. పేదవారికి ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ఒక్కొక్కిటి అమలు పర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజలందరూ మంచిని మంచిగా తీసుకోవాలని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వాన్ని కి ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉండాలని కోరినారు. కోదాడ శాసనసభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారీగా విభళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవ రావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏ ఈ నాగ రత్నమ్మ ,కార్యదర్శి సురేష్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కోదాడ టౌన్ జూన్ 19(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు వంగవీటి. రామారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు కౌన్సిలర్ల తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నాయకుడు రాహుల్ గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరావు, గంధం. యాదగిరి, సైదా నాయక్, రహీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్,బాగ్దాద్, తేప్పని శ్రీను, పాశం శ్రీను, నజీర్, సూర్యనారాయణ,భాజాన్, ముస్తఫా, ధావల్, రజనీకాంత్, జనార్ధాన్, ఖాజా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ సి టి ఈ న్యూఢిల్లీ వారిచే ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ గా ముత్తవరపు వెంకట రమణ ఎంపిక.



కోదాడ రూరల్ జూన్ 19(వుదయం ప్రతినిధి):కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ముత్తవరపు వెంకటరమణ తెలంగాణలోని మొయినాబాద్ ఆజాద్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం నేషనల్ ఫార్మసీ టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ టెక్నికల్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు బుధవారం నామినేటెడ్ సభ్యులలో ఒకరిగా ముత్తవరపు వెంకటరమణ ను ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా నామినేట్ చేశారు. గతంలో కూడా వీరు ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా పని చేయడం జరిగినది. ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడిగా వీరు నిర్వర్తించే బాధ్యతలు మిగిలిన సభ్యులతో కలిసి ఇండియాలో ఫార్మసీ ఎడ్యుకేషన్ డెవలప్ చేయటం, కొత్త కళాశాలకు మంజూరు మరియు రెగ్యులేట్ చేయటం . ప్రపంచంలో ఫార్మసీ రంగంలో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం. తెలంగాణలో కోదాడ ప్రాంతానికి చెందిన ముత్తవరపు వెంకటరమణ సూర్యాపేట జిల్లా కాపుగల్లు గ్రామానికి చెందినవారు. వీరి తల్లిదండ్రులు ముత్తవరపు భాస్కరరావు, కుమారి. వీరు పదో తరగతి వరకు కోదాడ సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి నందు, ఇంటర్మీడియట్ విశ్వశ్రీ కళాశాల విజయవాడ, బీఫార్మసీ ఎస్ సి ఎస్ కాలేజ్ కర్ణాటక, ఏం ఫార్మసీ అన్నామలై యూనివర్సిటీ మరియు పీహెచ్డీ నాగార్జున యూనివర్సిటీ నందు విద్యాభ్యాసం పూర్తి చేశారు. వీరు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులుగా ఎంపికైనందుకు నలగొండ మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్, సొసైటీ చైర్మన్ నంబూరు సూర్యం, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ముత్తవరపు రామారావు, ఫైనాన్స్ హనుమంతరావు తదితరులు ఆయన్ని అభినందించారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన ఉమ్మడి నిజాంసాగర్ కాంగ్రెస్ నాయకులు



నిజాంసాగర్, జూన్ 19(వుదయం ప్రతినిధి): ఉమ్మడి నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును కలిశారు. గత 15 రోజులుగా తేలికపాటి అస్వస్థతతో ఉన్న ఎమ్మెల్యే ప్రస్తుతం కోలుకుంటున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి తరలివెళ్ళారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యవంతులుగా తిరిగి జుక్కల్ చేరుకుని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితర నాయకులు నియోజకవర్గ అభివృద్ధిపై పలు అంశాలపై ఎమ్మెల్యేతో చర్చలు జరిపారు.

# నలుగురు దొంగలను అరెస్ట్ చేసిన కోదాడ పట్టణ పోలీసులు.

**-మీడియా సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించిన ఎస్పీ నర్సింహ.**
**-11 లక్షల విలువ గల 8 తులాల బంగారం**
**-250 గ్రాములు వెండి బైక్ మూడు సెల్ ఫోన్ సీజ్**
**-నిందితులలో ఇద్దరు మైనర్లు .**



సూర్యాపేట జూన్ 19(వుదయం ప్రతినిధి): రాత్రిపూట తాళం వేసి ఉన్న ఇంట్లోనే టార్గెట్గా చేసి ఇంటి తాళాలు పగలగొట్టి విలువైన బంగారు వెండి ఆభరణాలను దొంగిలించి వెల్లిన నలుగురు వ్యక్తులను కోదాడ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ఒకరు మైనర్ కాగా మిగతా ముగ్గురు మేజర్లు. సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ నరసింహ నిందితుల వివరాలను వివరించారు. ఇటీకాల ఫణిచంద్ చేకూరి నాగేంద్రబాబు మరో ఇద్దరు మైనర్లతో కలిసి రాత్రిపూట తాళం వేసి ఉన్న ఇండ్ల తాళాలు పగలగొట్టి విలువైన బంగారు ఆభరణాలు దొంగిలించడంతో పాటు ఒంటరిగా ఉన్న వృద్ధులు, ఒంటరిగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న మహిళలను టార్గెట్ చేసి మహిళ మెడలో ఉన్న బంగారు ఆభరణాలను లాక్కొని చైన్ స్నాచింగ్ చేస్తున్నారని గత నెలలో కోదాడ పట్టణంలో ఒంటరిగా ఉన్న మహిళ వద్ద చైన్ దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు. కోదాడ మునగాల ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేశారని , ఈ దొంగతనాలన్నీ కెటిఎమ్ బైక్ పై చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. గురువారం నిందితులను కోదాడ పట్టణ పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారని ఈ దొంగతనాలలో ఇద్దరు మైనర్ బాలురు ఉండటంతో వారిని జువైనల్ కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానితులు తారాస పడితే స్థానిక పోలీసులకు డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. దొంగిలించిన బంగారు వెండి ఆభరణాలను వాటాలుగా పంచుకొని అమ్మేందుకు గురువారం ఉదయం నిందితుడు ఫణి చందు కోదాడ పట్టణంలోని నాగేంద్రబాబు ఇంటికి రాగా నమ్మదగిన సమాచారంతో కోదాడ పట్టణ పోలీసులు పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి విచారించగా మొత్తం ఏడు కేసుల్లో 11 లక్షల విలువ గల 8 తులాల బంగారం, వెండి కెటిఎమ్ బైక్ 60 వేల విలువగల మూడు సెల్ ఫోన్లు నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఫణి చంద్ మద్యానికి బానిసై జల్సాలకు అలవాటై మిత్రులతో కలిసి దొంగతనాలు చేశాడని ఇతనిపై కోదాడ టౌన్, హుజూర్నగర్, చౌటుప్పల్ ,అనంతగిరి, నేలకొండపల్లి ,మునగాల, చిలుకూరు, వేములపల్లి, నిడమనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పలుసార్లు దొంగతనం కేసులు నమోదయి జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ కే శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్సై బి సుధీర్ కుమార్, ఏఎస్ఐ హనుమాన్, హెచ్ సి లు బి శ్రీనివాస్, కరుణాకర్, కృష్ణ, పి సీలు ఎల్లారెడ్డి, కొండలు, సతీష్ పోలీస్ సిబ్బందిని పర్యవేక్షణ చేసిన కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డిని అభినందించి రివార్డ్స్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ

**-తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**
**-మాజీ సర్పంచ్ రాజేందర్, వెల్మకన్న గ్రామస్తులు**
**-గత కొన్ని సంవత్సరాలుగా అధికారులతో విన్న వించుకున్నా ఫలితం శూన్యం నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు వెంటనే సమస్యను పరిష్కారించాలని మాజీ సర్పంచ్ రాజేందర్, వెల్మకన్న గ్రామస్తుల డిమాండ్**



కౌడిపల్లి జూన్ 19(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ మండలంలోని వెల్మకన్న గ్రామస్తులు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. వివరాల్లోకి వెళితే కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామ శివారులో ఉన్న 447సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయం లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదని గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారుల వద్ద మొర పెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ తో పాటు వెల్మకన్న గ్రామస్తులు కలిసి గురు వారం నాడు ధర్నా చేయడం జరిగిందని అన్నారు. ఖచ్చితంగా స్థానిక తహశీల్దార్ స్పందించి చర్యలు తీసుకోనీ వెల్మకన్న గ్రామానికి న్యాయం చెయ్యాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పొందిన అసైన్డ్ పట్టాను వెంటనే రద్దు చెయ్యాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ ఆంజనేయులు వారికి నచ్చచెప్పి తప్పకుండా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి తగు చర్య తీసుకుంటానని అక్రమంగా అసైన్డ్ భూమి పైన పట్టా పొందినట్లైతే పై అధికారులకు నివేదిక సమర్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఎంపీటీసీ సర్దన కిషన్, మాజీ సర్పంచ్ గంగాగౌడ్, మాజీ వార్డ్ సభ్యులు రమేష్, అశోక్ గ్రామస్తులు రాకేష్, వినోద్, రాజు, నర్సింలు , యేసు, మనోహర్, మహేష్, మాణిక్య, శ్రీనివాస్, పోచయ్య, ముకేష్, సతీష్, శ్రీధర్, భిక్షపతి, ప్రభాకర్, దుర్గా, మల్లేశం, మహేశ్వరి, సుజాత, అంజయ్య, మనోహర్, మాణిక్య రాజు, అంజయ్య, కిషన్, ముత్తయ్య, జహంగీర్, బాల్ లింగం, శ్రీనివాస్, రవి, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మరియు శ్రీ స్వామీ వివేకానంద యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.


# నెంబర్ ప్లేట్స్ లేని 11 వాహనాలు సీజ్

**ఎస్సై ఉదయ్ కుమార్**



ధర్మపురి జూన్ 19(వుదయం ప్రతినిధి): నెంబర్ ప్లేట్స్ లేని 11 వాహనాలను గురువారం స్పెషల్ డ్రైవ్ చేసి సీజ్ చేసినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పోలీస్ సిబ్బంది తో కలసి కమలాపూర్ చౌరస్తా లో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 11 వాహనా లను సీజ్ చేసి జరిమానా విధించినట్లు తెలిపారు. సీజ్ చేసిన వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగిందని తెలిపారు. అసాంఘిక శక్తులను , అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు,నేరాల అదుపు చేయడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్ష్యమని తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గించి, ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



కోదాడ టౌన్ జూన్ 19(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అభినయ్, కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని 15 వ వార్డులో మండల పరిషత్ పాఠశాలలో చదువుకునే 75 మంది పేద విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు అజీమ్ ఆధ్వర్యంలో బ్యాగులు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా పేద పిల్లలకు ఉపయోగపడే విధంగా యూత్ కాంగ్రెస్ సభ్యులు సేవా కార్యక్రమాలు చేయడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. దానగుణం కలిగి ఉన్న అజీమ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అభినయ్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు అజీమ్, ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు షేక్ బాజన్, మాజీ కౌన్సిలర్లు షాబుద్దీన్, షఫీ పాఠశాల హెచ్ఎం భూపాల్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శాలువాతో సత్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటిడిఏ పిఓ రాహుల్ ని



భద్రాచలం డివిజన్ జూన్ 19(వుదయం ప్రతినిధి):జిల్లా లెవెల్ టిఓటి శిక్షణ జాతీయ సికిల్ సెల్ అనీమియా పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్ భద్రాచలం ఐటీడీఏ రోడ్ లో గిరిజన సంక్షేమ హాల్ నందు జిల్లా లెవెల్ టిఓటి శిక్షణ జాతీయ సికిల్ సెల్ అనీమియా పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ఐటిడిఏ పిఓ రాహుల్ జాతీయ సికిల్ అనీమియా పై అవగాహన మరియు శిక్షణ సందర్భంగా ప్రభుత్వ వైద్యుల సహకారంతో పేద ప్రజలకు ఉచితంగా చికిత్స అందిస్తున్నారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపూల మొక్కను అందించిన శాలువాతో సత్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటిడిఏ పిఓ రాహుల్ ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21న పటాన్చెరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- మైత్రి మైదానంలో భారీ ఏర్పాట్లు..**
**- భారీ సంఖ్యలో హాజరుకానున్న విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు, అధికారులు.**



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్జూన్ 19(వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో భారీ స్థాయిలో యోగా దినోత్సవం వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో.. వివిధ శాఖల అధికారులు, యోగ నిర్వహణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మైత్రి మైదానంలో. యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ అనే పదం పరమాత్మతో మనస్సు యొక్క అనుసంధానం ఫలితంగా పరిపూర్ణమైన సమస్థితిని లేదా మానసిక సమతుల్యతను సూచిస్తుందని తెలిపారు. యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఏజెన్సీలకు అన్యాయం



బెల్లంపల్లి, జూన్19 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీ లోని ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఏజెన్సీ లకు అన్యాయం జరిగిందని బీజేపీ నాయకులు అన్నారు. గురువారం బూత్ అధ్యక్షులు ఏముర్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ జ్యోస్నకు మెమోరాండం అందజేశారు. సందర్భంగా మండల అధ్యక్షులు దూడపాక భారత్ మాట్లాడుతు ఏజెన్సీ గ్రామమైన కిష్టంపేట లోని ఎస్టీ లకు తీవ్రమైన అన్యాయం కేవలం ఏడు ఇల్లు మాత్రమే కేటాయించడం చాలా బాధాకరం అని పేర్కొన్నారు. ఏజన్సీలో ఇతరులకు ఎక్కువ ఇండ్లు మంజూరుచేసి కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులనుండి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. లబ్దిదారుల ఎంపిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులు కలిసి ఫైనల్ చేశారని, అలాగే తాండూర్ మండలంలోని చాలా గ్రామపంచాయతీలో ఇదే తరహాలో ఎందరో నిరుపేదలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకె ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చారని ఆరోపించారు. మండల వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపికపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకొని అర్హులకి న్యాయం చేయగలరని కోరారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అనర్హులు ఉన్నట్లయితే వాటిని రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్, సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి, సిద్ధం మల్లేష్, కోమండ్ల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, ధర్మరాజుల రమేష్, చల్లూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ



పరకాల జూన్19 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్థానిక పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు రాష్ట్ర నాయకులు పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి,డాక్టర్ సంతోష్ కుమార్ గుజ్జా సత్యనారాయణ రావు పాల్గొని చెట్లు నాటడం జరిగింది. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ..గత 11 సంవత్సరాలలో సేవ సుపరిపాలన మరియు పేదల సంక్షేమమే ధ్యేయంగా పధాని నరేంద మోదీ న్యాయకత్వంతో భారత్ ప్రతి సవాలను ఎదుర్కొంటూ మన దేశ సైనికులు ధైర్య సాహసాలతో సరిహద్దు లో ప్రాణాలను పణంగా పెట్టి మనల్ని రక్షిస్తూన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఎగుమతులు 34 రెటు పెరిగి 23,622 కోటకు చేరాయి. 'పచండ' హెలికాప్టర్ ఆకాశ్ వంటి స్వదేశీ అభివృది చేసిన ఆయుధాలను సెనికులు విజయవంతంగా వినియోగించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ లో భారత సెనిక దళాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్ మరియు పాకిసాన్ పాంతంలో 9 ఉగవాద శిబిరాలు, 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగింది. ముంబయి పుణె , ఢిలీ హెకోరు, హెదరాబాద్ దిల్సుఖ్ నగర్ వంటి నగరాల్లో బాంబు పేలుడు ఘటనలు జరిగాయి. అప్పుడున్న ప్రభుత్వాలు ఉగ్రవాద చర్యలు అన్చివేయలేకపోయాయి మోడీ వచ్చాక వాళ్ళ ఆటలు సాగనీయకుండా చర్యకు ప్రతి చర్య ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా భారత సైన్యాన్ని సంసిద్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ పి జయంత్ లాల్,చందుపట్ల రాజేందర్ రెడ్డి, కూతురు రాజు రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజకుమార్, నడికూడా మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ మార్త రాజభద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్ర రామన్న, మేకల రాజా వీరు, దార్నారాయణదాసు, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త బిక్షపతి, బండి రవి,కొమ్మిడి మహేందర్రెడ్డి, మాజీ సర్పంచ్ శివకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, ఆకుల రాంబాబు, మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద, బాసని హేమలత పటేల్, పాలకుర్తి ప్రతాప్, ముత్యాల దేవేందర్, జి నర్సయ్య, దయ్యాల దేవరాజ్, బాలాజీ మురళీకృష్ణ, పుట్ట రవీందర్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, పల్లె బోయిన భద్రయ్య, దాసరి వెంకటేశ్వర్లు, భూర వెంకటేశ్వర్లు, సంఘ నరేష్, కాలువల గోపీనాథ్, కోడల లింగమూర్తి,సంగీత,గాజర్ల సదానందం జనగాని రాజు, మంతెన సంతోష్, భాస్కర్ బాబు యాదవ్, బిక్షపతి మరియు బూత్ అధ్యక్షులు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**-మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి,**



వెల్దండ జూన్ 19 (వు దయం ప్రతినిధి) అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పేదలు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటుందని తిమ్మి నూని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు గురువారం గ్రామంలో మంజూరైన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మండల గిరిజన సంఘం మాజీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, ప్రశాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, లక్ష్మయ్య, సోమ్లా, పద్య, తిరుపతి తదితరులు ఉన్నారు.

# ఈపాస్ ద్వారానే విత్తనాలు అమ్మాలి : ఏడిఏ బి.అనిత



జన్నారం, జూన్ 19(వుదయం విలేకరి) ఈపాస్ మిషన్ ద్వారానే ప్రతి డీలర్ విత్తనాలను రైతులకు అమ్మాలని మంచిర్యాల జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఏ) బి.అనిత పేర్కొన్నారు.గురువారం రోజున మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలలో తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా బిల్లు ఇవ్వాలని అన్నారు.అలాగే రైతులు పత్తి విత్తనాలు,వరి గింజలు తదితర వాటికి సంబంధించిన బిల్లులను భద్రపరుచుకోవాలని తెలిపారు.డీలర్లు సీడ్ , ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ రోజు వారి డేటాను కచ్చితంగా స్టాక్ రిజిస్టర్ లలో బిల్ బుక్ లలో మైంటైన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పి.సంగీత, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన దమ్మపేట

**-ఎస్సై సాయి కిషోర్ రెడ్డి**




జూన్ 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో మందలపల్లి సెంటర్లో నేషనల్ హైవేపై రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించి ఉన్న దుకాణా దారులకు అవగాహన కార్యక్రమం ఏర్పరిచి రోడ్డు భద్రత ప్రమాణాలను మరియు మందలపల్లి సెంటర్ నందు జరుగు ఆక్సిడెంట్లపై అవగాహన నిర్వహించి వారిని రోడ్డు నియమాలకు అనుగుణంగా షాపులను పెట్టుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది అదేవిధంగా గంజాయి వంటి మత్తు పదార్థాలు యొక్క రవాణా మరియు సేవించే వచ్చే దుష్ప్రభావాలు అలాగే సైబర్ నేరాల గురించి వివరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిఐ అశ్వరావుపేట, ఎస్ఐ దమ్మపేట మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



న్యూస్ కొండపాక జూన్ 19 వుదయం (ప్రతినిధి): మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజు ఉచిత పాఠ్య పుస్తకాలను కళాశాల గ్రంథపాలకులు హిమబిందు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ హరిప్రసాద్ నాయుడు చేతులమీదుగా విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ హరిప్రసాద్ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇంటర్ విద్యను విద్యార్థులు ఉపయోగించుకొవలన్నారు. విశాల మైన భవనాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవం కలిగిన అధ్యాపకులచేసి అత్యుత్తమ బోధన కలిగిన కొండపాక ఇంటర్మీడియట్ కాలేజీలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశాడు. ప్రయివేట్ కాలేజీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, చదువు కోసం వేలకు వేల రూపాయల ఖర్చు చేస్తూ ఆర్థిక అప్పుల ఊబిలో కూరుకుపోవద్దని హితవు పలికాడు . ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది శశిధర్ రెడ్డి, రాములు,శ్రీలిల,గాదె వెంకన్న, సత్యనారాయణ,అనితా, మహేందర్, పద్మ తిరుపతి, గీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



న్యూస్ కొండపాక జూన్ 19 (వుదయం ప్రతినిధి): రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రోజువెలికట్ట క్రాస్ రోడ్డులో మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు కాంగ్రెస్ శ్రేణులు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అన్నారు. నిరంతరం పేదల అభ్యున్నతి కోసం ఆలోచించే వ్యక్తిత్వం , త్యాగానికి ప్రతిరూపం రాహుల్ గాంధీ అన్నారు. నిరంతరం దేశం కోసం పరితపిస్తు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే మహోన్నత వ్యక్తి ఆయన సొంతం అన్నారు. దేశంలో కుల గణన చేయాలని పార్లమెంట్ లో బిల్లు పెట్టి బహుజనులందరికీ సమాన హక్కులు కల్పించాలని కోరాడు అన్నారు. భవిష్యత్తులో భారత దేశ ప్రధానిగా దేశ ప్రజలకు సేవలందిస్తూ, మన దేశాన్ని ప్రపంచ పఠంలో అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్ట పరశురాములు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం , గజవెల్లి సుదర్శన్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కొమ్ము మల్లికార్జున్ మాదిగ, తాళ్లపల్లి అంజయ్య , పెరుగు తిరుపతి , వడ్లకొండ రాజు, చుక్క యాదయ్య , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబు , యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మేర్గు ప్రభాస్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిద్ధులు, రాజశేఖర్ , పంబాల సురేందర్, సంజీవ్ , గ్రామ అధ్యక్షులు బుద్ధి రమేష్ , అఖిల్ , అడ్వకేట్ రాజు, సీనియర్ నాయకులు గంగాధర్ , మర్పడగా తిరుపతి రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల రమేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్ , మంగళ శ్రీను, నల్గాం కనకయ్య, తిమ్మారెడ్డిపల్లి రాజు, స్వామి, దుద్దెడ నరేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి , కాంటూరు నాగరాజు,బట్ట నరేష్, బడేకోల్ నరేష్, కరిడపల్లి ప్రవీణ్, రాంపల్లి రవీందర్, కిషన్, బట్ట భాను, ఎన్ఎస్యుఐ నాయకులు త్రినేష్ , భాను ప్రకాష్ పాల్గొన్నారు

# అంగన్వాడీ పాఠశాల విద్యార్థుల కు

**-10 వేల విలువగల నోట్ బుక్స్ పంపిణీ**



ధర్మపురి జూన్19(వుదయం విలేకరి): పట్టణంలోని న్యూ హరిజనవాడ అంగన్వాడీ పాఠశాలలో గురు వారం చిన్నారుల సౌకర్యార్థం నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్స్, పలకలు,రంగ.హరినాథ్ మిత్ర బృందం దాతల సహకారంతో అందజేశారు.ఈ సంవత్సరం ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్ మాధవి, రంగ హరినాధుని సంప్రదించడంతో దాత హైదరా బాద్ బిల్డర్ ముత్యాల.వెంకటేష్ సహృద యంతో ముందుకు వచ్చి సుమారు 10 వేల రూపాయల విలువగల పిల్లలకు ఉపయోగపడే సామాగ్రిని అందజేశారు. దాత వెంకటేష్ కు పాఠశాల ఉపాధ్యా యులు,చిన్నారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగ హరినాథ్, రంగు లక్ష్మీ నరహరి, కొండ వినయ్ కుమార్, పప్పుల శ్రీనివాస్, డాక్టర్ రవి, గుండా రాజేశ్వర్, స్తంభంకాడి జగదీష్, ప్రధానోపాధ్యాయురాలు కనకతార,సరిత, హరీష్, పిల్లలు పాల్గొన్నారు.

# మధిరలో 4వేల మందికి పైగా యోగ పై అవగాహన కల్పించి, నేర్పిన యోగా గురూజీ శ్రీనివాస్

**-గత 30 సంవత్సరాల నుంచి కూడా ఉచిత యోగా శిక్షణ**
**-పలువురు ప్రముఖులకు యోగ పై అవగాహన కల్పించిన శ్రీనివాసరావు**
**-ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ యోగ డే రోజున ఘనంగా నిర్వహిస్తున్న యోగ డే కార్యక్రమం**



జూన్ 19 (వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న యోగా గురూజీ నాళ్ళ శ్రీనివాసరావు గత 30 సంవత్సరాల నుంచి కూడా ఉచితంగా యోగ నేర్పుతూ, సాధన చేస్తూ మధిర మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు దాదాపు 4 వేల మందికి పైగా యోగ నేర్పించడం జరిగిందని తెలియజేసినారు. యోగ గురూజీ నాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా విశిష్టత అనేది ప్రతి ఒక్కరికి తెలియచేయాలి. భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా విశిష్టతను ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మధిర యోగ గురూజి నాళ్ళ శ్రీనివాసరావు తెలిపారు.యోగ తో మానసిక ప్రశాంతత, రుగ్మతలు కు దూరంగా ఉండటానికి, యోగ వలన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని యోగ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణ పలు రకాల వ్యాధుల నియంత్రణ కు ఉపయోగపడుతుందని దీర్ఘకాలిక వ్యాధులకు ఈ యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క మానవుడు కూడా మన నిత్యవసర వస్తువుల్లో భాగంగానే ప్రతిరోజు ఒక గంట వ్యాయామము లేక యోగ సాధన చేయాలని, యోగా వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా యోగ సాధన చేస్తూ నేర్పిస్తూ ఎంతోమందికి యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామాలు నేర్పించి ఇప్పటికీ కూడా ప్రతిరోజు ఉదయం క్లాసులు ఉచితంగా నేర్పించడం వలన ప్రతిరోజు సాధన చేసిన వ్యక్తులకి ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎన్ని కోట్లు సంపాదించినా ఆరోగ్యము సరిగా లేకపోతే ఉపయోగమే లేదు. కావున ఆరోగ్యమే మహాభాగ్యం అందువలన ప్రతి ఒక్కరూ కూడా ఏదో ఒక వ్యాయామం రోజుకు గంట పాటు చేసి అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

# స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**-మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి**



రాయపర్తి జూన్ 19 (వుదయం ప్రతినిధి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సైనికులు లాగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీకి సత్తా చాటాలని మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పిలుపునిచ్చారు గురువారం మండలం కోలన్ పల్లి, అరే గూడెం ' గ్రామంలోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకొరకుసన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగి చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ ఇంచార్జి తోట నర్సింగంలి, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, చిన్నల రాజబాబు, భాషబోయిన సుధాకర్, పార్టీ యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ ,స్థానిక నాయకులు బల్లకారి యాకయ్య , కుసుమ మధుసూదన్, వరికేలా మహేందర్ రెడ్డి, ముసుకు మోహన్ రెడ్డి, ఏనుతుల సమ్మయ్య, యర నర్సయ్య, కడుదుల కుమారస్వామి, బల్లకారి మధు, ఇంగిలి వీరయ్య, తుమ్మడపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



మెట్ పల్లి జూన్ 19 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు వారి నివాసంలో లోక్ సభ పతి పక్షనేత ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కట్ చేశారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్ మాజీ ఉ ప సర్పంచ్ సల్ల సునీల్ కల్లెడ గంగాధర్ ఎండి జాఫర్ ఇప్పపెల్లి గణేశ్ బైండ్ల శ్రీకాంత్ కోరే రాజ్ కుమార్ కనక దినేశ్ మహేష్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం...

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూన్ 19 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ సాయి రామా దేవాలయం నూతన కార్యవర్గ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి టెంకాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు ఆలయ ఈవో కే కాంతారెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు సాయిరామ దేవాలయ నూతన కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర దేవాలయ కార్యవర్గ సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

**మిచ్చమ్మ ఫౌండేషన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించి అన్నదానం పండ్లు పంపిణీ చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులు నసిర్**

**నెహ్రూ ఇందిరా రాజీవ్ గాంధీ లా త్యాగాలకు సేవలకు ప్రతిరూపమే రాహుల్ గాంధీ...**

**యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నసిర్**



కోరుట్ల జూన్ 19 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలంలో గల మిచ్చమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల మండల వెంకటాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మెంబర్ నసీర్ ఆధ్వర్యంలో గాందిరి నెహ్రూ కుటుంబాలు దేశం కోసం చేసిన త్యాగాలను వారసత్వం అయినా పేద ప్రజల గొంతుక లోక్సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలతో కేక్ కట్ చేయించారు అనంతరం పిల్లలకు అన్నదానం పండ్లు బుక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మీచ్చమ్మ ఫౌండేషన్ ఇన్చార్జి రాజేష్ సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్...

**సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు**



కోరుట్ల జూన్ 19 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డిఎస్పి రాములు సూచన మేరకు కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాల మీద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు ఇందులో భాగంగా మొత్తం 40 నెంబర్ ప్లేట్ లేనివాహ ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగిందన్నారు ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్ రామ్ చంద్రం మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ కథలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు



తిరుమలాయపాలెం మండల జూన్ 19(వుదయం ప్రతినిధి): పరిధిలోని బచ్చోడు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి గారి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి.మండల ఇంచార్జ్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపిపి కొప్పుల అశోక్. షేక్.కరీం. మల్లయ్య.తదితరులు ఉన్నారు

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

## సర్కులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ..

## ఇంటర్ విద్యాశాఖ అధికారులు

## టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి



పాలేరు జూన్ 19(వుదయం ప్రతినిధి): జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే . రవిబాబు స్పందించారు. 2025– 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్యా సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే. రవిబాబు సర్క్యులర్ ను జారీ చేశారు.

తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్కులర్ కాపీలను పంపించారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు.

జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్కులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజు రాయితీ సర్కులర్ ఆదేశాలను అమలువరున్తున్నందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు.తెలియజేశారు.

# ప్రగతినగర్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయండి...

**: బిజెపి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి**



కుత్బుల్లాపూర్, జూన్ 19,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ లో బహుళ అంతస్తుల నిర్మాణం వలన పట్టణీకరణ జరిగి ట్రాఫిక్ సమస్య తీవ్రతరమైనదనీ పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు నివేదించినప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేసినట్లు స్థానిక అధ్యక్షులు నరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలీప్ సర్కిల్, ఇన్కయిస్ సర్కిల్, మూడు కోతుల జంక్షన్ వద్ద స్కూల్ బస్సులు, ఉ ద్యోగుల పికప్ బస్సులు, అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాకి సంబంధించిన వాహనాలు, వాటర్ టాంకర్స్, ప్రైవేటు వాహనాలతో అనునిత్యం రద్దీగా మారినా సిగ్నల్స్ ఏర్పాటు లేకపోవడంపై నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీనికి వెంటనే స్పందించిన మియాపూర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ట్రాఫిక్ కానిస్టేబుల్ను జంక్షన్ల వద్ద ఉండేలా చూస్తానని, పై అధికారులకు ట్రాపిక్ సమస్యలను వివరించి సిగ్నల్స్ ఏర్పాటుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, జిల్లా నాయకులు డాక్టర్ రాజు, సుమన్ రావు, చక్రధర్, జక్కుల రవి యాదవ్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్, కిషోర్, సీనియర్ నాయకులు మందపాటి శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శివకుమార్ గుప్తా, నల్లమోతు నరేష్, కార్యదర్శులు వింజం రామకృష్ణ, లక్ష్మి, కోశాధికారి రవి, అనిరుద్ర, వేణుమాధవ్, రాహుల్, తరుణ్, పట్నాయక్, నాగళ్ళ శేషగిరి, మల్లికార్జున్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి...

**: టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి**



కుత్బుల్లాపూర్, జూన్ 19,(వుదయం ప్రతినిధి),అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక సంజీవని లాంటిదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తెలిపారు.

ఈ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామ నివాసి వెంకట్రామ్ శివ ప్రసాద్ రెడ్డికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్, దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ధర్మపురి జూన్19(వుదయం విలేకరి):ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలో నంది చౌక్ వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంఘనబట్ల.దినేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దినేష్ మాట్లా డుతూ రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవలను కొనియాడారు.శ్రీలక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈ కార్య క్రమంలో దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్, వేముల. రాజేష్, చిలుముల.లక్ష్మణ్, చీపురుశెట్టి రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అప్పం తిరుపతి, సింహారాజు ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొలపు రాజుల విగ్రహ ప్రతిష్టాపన



జన్నారం, జూన్ 19(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో గురువారం రోజున పోలపు రాజుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముందుగా మేదరులు గ్రామంలో ర్యాలీగ వెళ్లి పొలపు రాజుల విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఒడిపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి నీలి నరసింగం,కోశాధికారి కోడి జుట్టు రాజన్న, ప్రచార కార్యదర్శి ఒడిడపల్లి వెంకటేష్, వొడిపల్లి ప్రభాకర్, పుట్టా నరిసింగం, నీల మధు, ఒడిపెల్లి లచ్చన్న, రాపాల లచ్చన్న, మండల ఉపాధ్యక్షులు చిలువేరు నరసయ్య, కోశాధికారి పిల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు నడిపిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి జూన్ 19 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి నుండి గట్టుప్పలపల్లి రాంపూర్ మీదుగా తలకొండపల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు అనంతరం బస్టాండ్ ఆవరణ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఆర్టీసీ బస్సులు నడిపి స్థానిక నాయకుల్లో ఉత్సాహం నింపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారందరికీ రవాణా సౌకర్యం కల్పించేందుకు తగిన కృషి చేస్తామని ఆయన అన్నారు పల్లెకు ఆర్టీసీ బస్సులు నడిపి ప్రజల సంక్షేమ విదంగా ముందుకు సాగుతామని అన్నారు అదేవిధంగా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగింది అనీ ఆయన పేర్కొన్నారు సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరేవేసి బాధ్యత ప్రభుత్వానిది ఆయన పేరుతున్నారు ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ శ్రీనివాస్ గౌడ్ యాట నరసింహ డోకూరి ప్రభాకర్ రెడ్డి రేణు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హరి మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు ఎంపీపీలు సర్పంచులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# క్షయ వ్యాధిని గుర్తించడంపై అవగాహన కల్పించాలి.!

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**



వరంగల్, జూన్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ , టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో పిల్లల్లో క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన , శిక్షణ కార్యక్రమం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ సాంబశివరావు మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిల్లో పిల్లల్లో క్షయను గుర్తించడంపై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించి సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య సిబ్బంది, ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రులు, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్షయ రహిత జిల్లాగా మార్చుదమని ఆయన అన్నారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి దీని యొక్క ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉ న్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపారు .

ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, క్షయ వ్యాధి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆచార్య , జిల్లా విద్యాశాఖదికారి జ్ఞానేశ్వర్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ విజయ్ కుమార్ , మెడికల్ ఆఫీసర్లు, సీడీపీవో లు, ఎన్ టి ఈ పి టీం, ఆర్ బి ఎస్ కె,

డిపీహెచ్ఎన్ఓ మనోజ , ఆశా నోడల్ ఆఫీసర్లు. టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, స్టేట్ టెక్నికల్ మేనేజర్ హెప్సిబా. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గుండె సురేందర్ పాల్గొన్నారు.

# నందిపేట్ లో రక్తదాన శిబిరం

కామారెడ్డి, జూన్ 19(ఎ.ఎం.ఎస్): నందిపేట్ మండల్ కేంద్రంలో పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి సుఖీభవ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడవ సారి రక్తదానం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.